

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు

13 జులై 2025 పేజీలు : 08 ఆదివారం

## 20 టీడీపీ ప్రభుత్వంలో లక్షల ఉద్యోగాలు

### టీడీపీ సమన్వయకర్త సోమిరెడ్డి రాజగోపాల్ రెడ్డి



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :**

టీడీపీ ప్రభుత్వంలో 20 లక్షల ఉద్యోగాలు కల్పించబడతాయని సర్వేపల్లి నియోజకవర్గ టీడీపీ సమన్వయకర్త సోమిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. శనివారం సాయంత్రం మల్లూరు గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమాన్ని ఆయన నిర్వహించారు. మల్లూరు

మిగతా 2

### మంత్రి ఆనం సారథ్యంలో..
## మెగా జాబ్‌మేళా





### అధికారుల సన్నాహక సమావేశం

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :**

ఆత్మకూరు నియోజకవర్గానికి ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహిస్తున్న రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి పెద్దఎత్తున మెగా జాబ్ మేళా నిర్వహించేలా నిర్ణయించారు. ఈ మేరకు ఆయన ఆదేశాలతో స్థానిక ఆర్డీవో భూమిరెడ్డి పావని అధ్యక్షతన వివిధ శాఖల, కంపెనీల అధికారులతో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఆనం రామనారాయణరెడ్డి సంక్షేమం సాధించినా.. అభివృద్ధి చేసినా.. భారీగా, ప్రత్యేకంగా, ప్రజలకు బాగా ఉపయోగపడేలా చేయడం అందరికీ తెల్సిందే. అదేబాటలో గతంలో నిర్వహించిన జాబ్‌మేళాలకు భిన్నంగా పెద్దఎత్తున ఈ ధపా జాబ్‌మేళా నిర్వహించి వందలాది మందికి మంచి బహుళజాతి కంపెనీల్లో ఈ నియోజకవర్గ యువతకు ఉద్యోగావకాశాలు కల్పించాలన్న సంకల్పంతో అనేక కంపెనీల ప్రతినిధులతో, నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారులతో చర్చించి ఆగస్టు నెలలో ఆత్మకూరులో జాబ్‌మేళా నిర్వహించేలా రంగం సిద్ధం చేశారు. ఈ విషయమై ఎక్కడ నిర్వహించాలి, ఎలా నిర్వహించాలి అనే అంశాల గురించి ప్రత్యేకంగా సమావేశం నిర్వహించాలని మంత్రి రామనారాయణరెడ్డి ఆదేశించారు. స్థానిక ఆర్డీవో భూమిరెడ్డి పావని వివిధ శాఖల, కంపెనీల అధికారులతో ప్రత్యేకంగా సమావేశం నిర్వహించి చర్చించారు. గతంలో ఆత్మకూరులో నిర్వహించిన జాబ్‌మేళాల్లో నిరుద్యోగ యువత మోసపోయిన విధంగా కాకుండా ఈ ధపా యువతకు ఖచ్చితంగా ఉద్యోగావకాశాలు లభించేలా మెగా జాబ్‌మేళాకు రూపకల్పన చేశారు. అత్యంత పకడ్బందీగా ఈ జాబ్‌మేళా నిర్వహించేలా అధికారులు ప్రణాళికలు రూపొందిస్తున్నారు. నిరుద్యోగులుగా ఉన్న యువత వారి దరఖాస్తులను నేరుగా ముఖ్యమంత్రి చంద్రబాబుకు అనుసంధానం అయ్యే విధంగా క్యూఆర్ కోడ్ విడుదల చేసి ఈ దరఖాస్తులను లింక్ చేయడం ద్వారా రాష్ట్ర ప్రభుత్వ భాగస్వామ్యంతో ప్రవేటు కంపెనీలలో యువతకు పూర్తిస్థాయి భద్రత లభించేలా కార్యక్రమం మంత్రి రూపొందించారు. మంత్రి ఆనం రామనారాయణరెడ్డి అభివృద్ధి, సంక్షేమం,

-మిగతా 2లో

### సమన్వయంతో పనిచేస్తేనే..
## ప్రజలకు మంచి చేయగలం



- జొన్నవాడలో ఎమ్మెల్యే ప్రశాంతమ్మ ఇంటింటి ప్రచారం
- ఏడాది కాలంలో ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తోంది
- నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలి

**బుచ్చిరెడ్డిపాలెం, మేజర్‌న్యూస్ :**

నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి ప్రజలకు ప్రభుత్వ ఫలాలు అందించాలని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి అన్నారు. శనివారం బుచ్చిరెడ్డిపాలెంలోని జొన్నవాడ గ్రామంలో ఆమె సుపరిపాలనలో తొలి అడుగు.. ఇంటింటికి టిడిపి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రశాంతమ్మ.. ఇంటింటికి తిరిగి ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. స్థానికంగా ఉన్న సమస్యలను తెలుసుకుని పరిష్కార మార్గం చూపారు. ప్రతి ఇంటికి వెళ్లి వారి యోగక్షేమాలు తెలుసుకుంటూ ముందుకు సాగారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. అస్తవ్యస్తంగా ఉన్న వ్యవస్థలను సరిదిద్దుకుంటూ సీఎం చంద్రబాబు పాలన సాగిస్తున్నారని వివరించారు. ఆర్థికంగా ఇబ్బందులున్నా అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తూ ప్రజలకు మేలు చేస్తున్నారని గుర్తు చేశారు. ల్యాండ్ యాక్ట్ రద్దు చేశారని, పింఛన్ల పెంపు, ఉచిత ఇసుక విధానం, ఉచిత గ్యాస్ సిలిండర్ల అందజేత వరకు అన్ని పథకాలు అమలు చేస్తున్నారని వివరించారు. తల్లికి వందనం పడనివారు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, అధికారులు, కూటమి నాయకులు సమన్వయంతో పని చేసి సచివాలయాల్లో నమోదు చేయించాలని ఆదేశించారు. గుంతల రోడ్లు లేకుండా రహదారులను అభివృద్ధి చేశారన్నారు. అలాగే ఒక తరగతి గదికి ఒకే టీచర్ అనే విధానంతో ఎడ్యుకేషన్‌ను మరో స్థాయికి తీసుకువెళుతున్నారని ప్రశంసించారు. విద్యాశాఖ పరిధిలో చిన్నారులకు మంచి విద్య అందించేందుకు

మిగతా 2

### ప్రజా సమస్యలపై నిర్లక్ష్యం వహిస్తే..
## చర్యలు తప్పవు



2లో

- నెల్లూరు నగరంపై దృష్టి పెట్టిన మంత్రి నారాయణ..
- సమస్య లేని నగరంగా చూడాలన్నదే లక్ష్యం !
- కార్పొరేషన్, ఇంజనీరింగ్, ప్రజారోగ్య శాఖ అధికారులతో మంత్రి సమీక్ష
- కార్పొరేషన్ సిబ్బందికి స్వీట్ వార్నింగ్
- సమస్యలపై నిరంతరం పర్యవేక్షించి పరిష్కరించాలి

నెల్లూరును సమస్యలు లేని నగరంగా మార్చాలని, అందుకు అధికారులు నైతిక బాధ్యత వహించాలి.. కార్పొరేషన్ పరిధిలో సమస్యలు లేకుండా చూడాలి.. అని రాష్ట్ర పట్టణ పురపాలక శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ పేర్కొన్నారు. శనివారం మంత్రి క్యాంపు కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు.

# ఏడాది పాలన.. అభివృద్ధికి ఆలంబన

- మంత్రి నారాయణ
- 46, 50వ డివిజన్లో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం
- కూటమి ప్రభుత్వంలో ప్రజలు సుఖసంతోషాలతో ఉన్నారంటూ వెల్లడి
- ప్రతి ఇంటికి పార్టీలతీతంగా లబ్ధి
- చంద్రబాబు అపారమైన అనుభవంతో పరిస్థితులు చక్కబడ్డాయి
- జగన్ ప్రభుత్వం అన్నా క్యాంటీన్లు మూసేసి రెండు లక్షల మంది పేదల కడుపు కొట్టింది
- ఆగిపోయిన పనులన్నీ పూర్తి చేస్తాం మంత్రి హామీ
- కటారపాలెంలోని కమ్యూనిటీ హాల్‌ను ఆరు నెలల్లో అందుబాటులోకి తెస్తాం





**నెల్లూరు అర్బన్/క్రైమ్, మేజర్‌న్యూస్ :** కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో అభివృద్ధి, సంక్షేమంతో ప్రజలకు భరోసా కలిగిందని రాష్ట్ర పట్టణ పురపాలక శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ అన్నారు. 46, 50వ డివిజన్లలో కటారిపాలెంలో శనివారం సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమం నిర్వహించారు.. ముందుగా డివిజన్‌కు విచ్చేసిన మంత్రి నారాయణకు స్థానికులు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఇంటింటికీ తిరిగి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా మంత్రి మీడియాతో మాట్లాడుతూ.. కూటమి పాలనలో ప్రశాంతంగా ప్రజలు ఎంతో సంతోషంగా ఉన్నారని, ప్రజల ఆనందానికి అవధులు లేవన్నారు. సుపరిపాలన తొలి అడుగుకు కార్యక్రమానికి ఎక్కడికి వెళ్లినా బ్రహ్మరథం పడుతున్నారన్నారు. ప్రతి ఇంటికి పార్టీలకు అతీతంగా లబ్ధి చేకూరిందని మంత్రి తెలియజేశారు.ఎన్డీఏ అధికారంలోకి వచ్చాక ప్రశాంతంగా, సంతోషంగా ఉన్నామని చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పరిపాలన చాలా బాగుందని ప్రజలు కితాబు ఇచ్చారని తెలిపారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ మాటమీద నిలబడ్డ ప్రభుత్వం తెలుగుదేశం పార్టీ అని.. ఎన్నికల హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుతున్నామన్నారు. తల్లికి వందనం చెప్పిన ప్రకారం అమలు చేశామని, అదేవిధంగా మూడు సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నామన్నారు. ఆగస్టు నుండి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అమలు చేస్తున్నామన్నారు. అన్నదాత సుఖీభవ కింద రైతులకు 20 వేల రూపాయలు అమలు చేయబోతున్నామన్నారు. దేశంలో ఎక్కడ లేని విధంగా వృద్ధ, వికలాంగులకు, వితంతు, ఒంటరి, డయాసిస్ పెన్షన్లకు పెన్షన్ ఇస్తున్నామని తెలియజేశారు. సీఎం చంద్రబాబు నాయుడుకి ఉన్నటువంటి అపార అనుభవంతో పరిస్థితులు చక్కబడ్డాయి అన్నారు. జగన్ ప్రభుత్వంలో అన్న క్యాంటీన్లు మూసేసి రెండు లక్షల మంది పేదలు కడుపు కొట్టిందని ఆయన మండిపడ్డారు. అభివృద్ధి ఎక్కడికక్కడ నిలిచిపోయిందని ఆగిపోయిన పనులన్నీ తిరిగి కూటమి ప్రభుత్వం ప్రారంభిస్తుందని తెలిపారు. నెల్లూరు కటారిపాలెంలో పేదల కోసం చేపట్టిన కమ్యూనిటీ హాల్ పనులు ఆపేసారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మరో ఆరు నెలల్లో కమ్యూనిటీ హాల్‌ను పూర్తి చేసి అందుబాటులోకి తెస్తానని ఆయన హామీ ఇచ్చారు. నెల్లూరులో 50 కోట్లతో డ్రైన్లు, కాలువల పనులకు ప్రారంభిస్తామన్నారు. హామీలన్నీ 100 శాతం నెరవేస్తామని మంత్రి నారాయణ ఈ సందర్భంగా తెలిపారు. కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నేత వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి, మాజీ మున్సిపల్ ఛైర్పర్సన్ తాళ్ళపాక అనూరాధ, మాజీ జెడ్పీటీసీ విజేతా రెడ్డి, డివిజన్ ప్రెసిడెంట్ మహేంద్రా రెడ్డి, క్లస్టర్ ఇంచార్జిలు కపిర శ్రీనివాస్ , సత్యనాగేశ్వర రావు, కో క్లస్టర్ ఖాదర్ బాషా, టీడీపీ మహిళా నాయకురాలు కపిర రేవతి తదితరులు పాల్గొన్నారు.

## నేర నియంత్రణపై జిల్లావ్యాప్తంగా ప్రజలకు అవగాహన కార్యక్రమాలు

**నెల్లూరు అర్బన్/క్రైమ్, మేజర్‌న్యూస్ :** జిల్లా వ్యాప్తంగా నేర నియంత్రణ, శాంతి భద్రతల పరిరక్షణ, అసాంఘిక శక్తుల ఆట కట్టించుటకు ఆయా గ్రామాలలోని గ్రామస్తులు, పెద్దలతో, యువతతో అవగాహన కార్యక్రమాలు శనివారం నిర్వహించారు. జిల్లా ఎస్పీ కృష్ణకాంత్ ఐపీఎస్ ఆదేశాల మేరకు అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) సిహెచ్ సౌజన్య సూచనలతో, జిల్లా పోలీస్ యంత్రాంగం ప్రజలతో భాగస్వామ్యులు అయ్యేలా కార్యచరణ రూపకల్పన చేసినట్లు తెలిపారు. ఆయా పరిధిలోని గ్రామస్తులతో సమా వేశం నిర్వహించి గ్రామంలోని సమస్యలు, ఆస్తి నేరాలు, నివారణ చర్యలు, సైబర్ మోసాల గురించి, గాంజా, ఇసుక అక్రమ రవాణా, రోడ్డు ప్రమాదాల నివారణ గురించి, మహిళలు మరియు బాలబాలికలపై జరిగే నేరాలు, ఇతర చట్టాలు, శిక్షలు గురించి ప్రజలకు అవగాహన కల్పిస్తున్నట్లు వారు తెలియజేశారు. గ్రామాలలో తగాదాలు, గొడవలు పడరాదని, అందరూ కలిసిమెలిసి సామరస్యంగా జీవించాలని వారికి తెలియజేయడం జరిగింది. అదేవిధంగా ఆయా పరిధిలోని సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేకంగా మెగా ఉంచి, చెడు నడత, సమస్యలు సృష్టించే అవకాశం ఉన్న వారిపై పోలీసు అధికారులు కౌన్సిలింగ్ నిర్వహించారు. చట్ట వ్యతిరేక కార్యకలా పాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరిం చారు. అదేవిధంగా ఎవరికైనా అనుమానాస్పదంగా ఎవరైనా కనిపిస్తే డయల్ 112 లేదా ఈగల్ సెల్ టోల్ ఫ్రీ నెంబర్ 1972 కి తెలపాలని ఈ సందర్భంగా వారు తెలియజేశారు.

## టీడీపీ ప్రభుత్వంలో 20 లక్షల ఉద్యోగాలు

(మొదటి పేజీ తరువాయి)

గ్రామంతో పాటు కుమ్మరమిట్ట, ఎస్సీ, ఎస్టీ కాలనీల్లో పర్యటించారు. స్థానిక సర్పంచి దువ్వూరు విజయ్‌కుమార్ రెడ్డి, స్థానిక అధికార పార్టీ సీనియర్ నాయకులు, మండల పార్టీ అధ్యక్షులు నీలం మల్లికార్జున యాదవ్ కార్యక్రమం ఏర్పాట్లను పర్యవేక్షణ చేశారు. తొలిసారిగా గ్రామానికి వచ్చిన ఆయనకు గ్రామస్తులు ఆత్మీయ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలు వివరించి ప్రజా సమస్యలు పట్ల ఆరా తీశారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. ఎన్నికల సందర్భంగా ప్రతి హామీని కూటమి ప్రభుత్వం అమలు చేస్తుందని సమన్వయకర్త సోమిరెడ్డి అన్నారు. ఇప్పటికే పింఛన్ 4 వేలకు పెంపు, ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు, తల్లికి వందనం, మత్స్యకార భృతి పెంపు పథకాలు అమలు చేస్తున్నామన్నారు. త్వరలోనే అన్నదాత సుఖీభవ ఆర్థిక సాయం రైతులకు అందిస్తామన్నారు. ఆగస్టు 15 తేదీ నుంచి మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం పథకాలు ఉంటాయన్నారు. పీ4 కార్యక్రమంతో పేదల జీవితాల్లో వెలుగు నింపుతున్న ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు ఉందన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు దువ్వూరు హేమంత్ రెడ్డి, దువ్వూరు హరి ప్రసాద్ రెడ్డి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీధర్ రెడ్డి, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సమన్వయంతో పనిచేస్తేనే ప్రజలకు మంచి చేయగలం



(మొదటి పేజీ తరువాయి)

డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి కిట్లు అందించారు. విద్యార్థులకు మధ్యాహ్నం సన్న బియ్యంతో పౌష్టికాహారం అందజేస్తున్నారు. ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించనున్నారు. రాష్ట్రానికి పలు కంపెనీలు తెచ్చి ఉద్యోగ అవకాశాలు కల్పించబోతున్నారు. ప్రజలు ఇంటి సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని, దానికి సరిచేసి త్వరలోనే ఇంటి స్థలాలు కేటాయించేలా ప్రయత్నిస్తామని చెప్పారు. తెలుగుదేశం నినాదమైన కూడు, గూడు, గుడ్డ వంటి కనీస సదుపాయాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. అలాగే జొన్నవాడ గ్రామంలో 40 లక్షల వ్యయంతో వివిధ అభివృద్ధి పనులు చేపట్టామని వివరించారు. భవిష్యత్తులో మరిన్ని సదుపాయాలు కల్పిస్తామని, అమ్మవారి దయతో గతంలో కుభాభిషేకం చేయించామన్నారు. అమ్మవారి ఆశీసులతో ఎమ్మెల్యేగా గెలిచామని సంతోషం వ్యక్తం చేశారు. ప్రజలకు అంతా మంచే జరుగుతుందని ఆమె ఆకాంక్షించారు. కార్యక్రమంలో జొన్నవాడ పంచాయతీ సర్పంచి పెంచలయ్య, వెంకటరత్నం, ఉమామహేశ్వరరావు, భాస్కర్ రెడ్డి, హరనాథ్, కందికట్టు సుబ్బయ్య, టీడీపీ ముఖ్య నాయకులు హరికృష్ణ, గోపిరెడ్డి, వంశీకృష్ణారెడ్డి, కేవీ శేషయ్య తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి ‘ఆనం’ సారథ్యంలో మెగా జాబ్‌మేళా

(మొదటి పేజీ తరువాయి)

సమస్యల పరిష్కారం, మౌళిక వసతుల కల్పనలో శాశ్వత ప్రాతిపదికన ప్రజలకు మరింతగా ప్రయోజనం ఉండేలా చేస్తుంటారు. గతంలో ఆయన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఆర్థిక శాఖ మంత్రిగా ఉన్న సమయంలో ఆత్మకూరును మున్సిపాలిటీగా మార్చడం, రెవిన్యూ డివిజన్ ఏర్పాటు చేయించడం, జిల్లా ప్రభుత్వ వైద్యశాల ఏర్పాటు చేయించడం, అనేక ప్రత్యేక విద్యాసంస్థలను నియోజకవర్గ కేంద్రంతోపాటు అన్ని మండలాలకు మంజూరు చేయించడం, అనేక వంతెనలు, రోడ్లు నిర్మించడం, చేజర్ల మండలం, తిరుపతి, శ్రీకాళహస్తికి అనుసంధానం అయ్యేలా పెన్నానదిపై అతిపెద్ద వంతెన ఏర్పాటు, ఆత్మకూరుకు 62 కోట్లతో బృహత్తర తాగునీటి పథకం, అనేక భవనాలు, అతిధి గృహాలు, స్టేడియం, కూరగాయల, చేపల మార్కెట్లు తదితరాలను అనేకం శాశ్వత ప్రయోజనకరంగా ఆయన చేశారు. ఈ దఫా జాబ్‌మేళా కూడా వాస్తవంగా నిరుద్యోగులకు ప్రయోజనం కల్గించేలా ఉండాలన్న లక్ష్యంగా ఆలోచన చేస్తున్నారు. డీఆర్‌డీవో మాజీ చైర్మెన్ డాక్టర్ గుంద్రా సతీష్‌రెడ్డి సహకారం కూడా తీసుకుంటున్నారు. జాబ్‌మేళా నిర్వహించే తేదీని, క్యూఆర్ కోడ్‌ను త్వరలో ప్రకటిస్తామని అధికారులు తెలిపారు. ఈ సన్నాహక సమావేశంలో మున్సిపల్ కమీషనర్ సి.గంగాప్రసాద్, స్కిల్ డెవలప్‌మెంట్ అధికారి ఖయ్యూం, రీజనల్ ప్లేస్‌మెంట్ అధికారిణి కిరణ్మయి, నెల్లూరు జిల్లా ప్లేస్‌మెంట్ అధికారి జనార్ధన్, స్థానిక పాలిటెక్నిక్, ఐటిఐల ప్రిన్సిపాల్స్, చెన్నై ఎంవోబిఐ గ్రూప్ కంపెనీ హెచ్‌ఆర్ బిజినెస్‌హెడ్ స్వామినాధన్, కన్నన్, డిఆర్‌డివో సైంటిస్ట్ శ్రీనివాసులు, బిజెపి సీనియర్ నాయకుడు కుడుముల సుధాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలపై నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు

**నెల్లూరు అర్బన్/క్రైమ్, మేజర్‌న్యూస్ :** ప్రజా సమస్యలపై నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని రాష్ట్ర పట్టణ పురపాలక శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ హెచ్చరించారు. శనివారం నెల్లూరులోని మంత్రి క్యాంపు కార్యాలయంలో కార్పొరేషన్ ఇంజనీరింగ్, ప్రజారోగ్యశాఖ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ.. నెల్లూరుని సమస్యలు లేని నగరంగా మార్చాలని, అందుకు అధికారులు నైతిక బాధ్యత వహించాలన్నారు. కార్పొరేషన్ పరిధిలో సమస్యలు లేకుండా చూడాలన్నారు. నగరవాసులు పురమిత్ర యాప్ ద్వారా అప్లోడ్ చేసిన సమస్యలపై దృష్టి పెట్టాలన్నారు. క్షేత్రస్థాయిలో పరిశీలించి సత్వరమే పరిష్కార మార్గం చూడాలని తెలియజేశారు. స్వచ్ఛమైన తాగునీరు అందించాలని, కలుషిత నీరు వస్తుందని ఫిర్యాదు అందిన వెంటనే, ఆ సమస్యను సత్వరమే పరిష్కరించాలన్నారు. డ్రైన్ల పూడికతీత పనులపై నిత్యం పర్యవేక్షణ పెట్టాలని అధికారులకు తెలియజేశారు. మంచినీటి పైప్‌లైన్ కోసం తవ్విన రోడ్ల మరమ్మత్తుల పనులను తక్షణమే చేపట్టాలని, పార్కులు, ఎండ్ టు ఎండ్ సీసీ రోడ్లు త్వరగా పూర్తి చేయాలన్నారు. పారిశుధ్యంపై ప్రత్యేక నిఘా పెట్టాలన్నారు. ఏ సమస్య కూడా నా వరకు రాకుండా చేసినప్పుడే అధికారులు బాగా పని చేసినట్టన్నారు. ప్రజా సమస్యలపై నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించే ప్రసక్తే లేదని, చర్యలు తప్పవని సుతిమెత్తగా హెచ్చరించారు. సమీక్షలో కార్పొరేషన్ కమీషనర్ నందన్, డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్, టీడీపీ సీనియర్ నేత వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి, మాజీ మున్సిపల్ ఛైర్పర్సన్ తాళ్ళపాక అనూరాధ, మాజీ జెడ్పీటీసీ విజేతా రెడ్డి, టీడీపీ ముఖ్యనేతలు, కార్పొరేషన్ సిబ్బంది పాల్గొన్నారు.



- వినూత్న పంథాల్లో అక్రమార్కుల దూకుడు..
- వరుస చేజింగ్‌లతో తిప్పి కొడుతున్న అధికారులు
- కంటికి రెప్పలా అడవుల సంరక్షణ
- రహస్య స్థావరాలు, మార్గాలపై స్పెషల్ ఫోకస్
- ఎర్రచందనం డంపింగ్, మైనింగ్ తవ్వకాలపై నిఘా
- స్మగ్లరు, మాఫియా గుండెల్లో ప్రకంపనలు



# నిఘానేత్రాల నీడలో.. వృక్ష, వనరులు, వన్యజాతులు

**నెల్లూరు/వేదాయపాళెం, మేజర్‌న్యూస్ :** వెలుగొండ అటవీప్రాంతాల్లో సహజసిద్ధమైన ప్రకృతి ప్రసాదించిన వనరులు, వనసంపద, జంతుజాతులను అక్రమ మార్గాల్లో కొల్లగొట్టి సొమ్ము చేసుకుంటున్న స్మగ్లరు, మైనింగ్ మాఫియా, వేటగాళ్ల ఆటలు కట్టించేందుకు అటవీ అధికారులు పారాహుషార్ అంటూ రెడ్ అలెర్ట్‌తో యాక్షన్ ప్లాన్ కార్యాచరణ అమలుకు శ్రీకారం చుట్టారు. ప్రభుత్వప్రోత్సాహం, ఉన్నతాధికారులు దిశ నిర్దేశిత ఆదేశాల మేరకు ఇప్పటికే వెలుగొండ అటవీ రిజర్వు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన నిఘానేత్రాల నీడలో వృక్ష, వనరులు, వన్యజాతులను కాపాడుకుంటూ వస్తున్న అటవీ అధికారులు ఎంతో చాకచక్యంగా వినూత్న పంథాల్లో అక్రమార్కుల దూకుడుకు వరుస చేజింగ్లతో కళ్లెం వేస్తూ తిప్పికొడుతున్నారు. ఫలితంగా నెల్లూరుతోపాటు తిరుపతి జిల్లాల పరిధిలో రాపూరు, నెల్లూరు రేంజ్ల తోపాటు నాయుడుపేట తదితర ప్రాంతాల్లో చేపట్టిన మెరుపుదాడులతో అక్రమమార్గాల్లో తరలిపోతున్న లక్షలాది రూపాయల విలువ చేసే ఎర్రచందనం దుంగలు, వాహనాలు, క్వార్ట్ (తెల్లరాయి)ని స్వాధీనం చేసుకోవడం తోపాటు భాద్యులైన స్మగ్లరు, మైనింగ్ మాఫియా ముఠా, వేటగాళ్లను వరుస దాడులతో అదుపులోకి తీసుకొని కోర్టుల ముందు హాజరుపరచి అరుదైన రికార్డు్ను అటవీశాఖ ద్వారా ప్రభుత్వానికి కానుకగా అందజేశారు.

ప్రకృతి ప్రసాదించిన అడవులలో హరించుకుపోతున్న అరుదైన వృక్షసంపద, వనరులు, వన్యజాతుల సంరక్షణపై పూర్తి స్థాయిలో దృష్టిసారించిన కూటమి ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యసాధనలో భాగంగా జిల్లాలో విచ్చల విడిగా పెద్ద ఎత్తున సాగుతున్న ఎర్రచందనం, మైనింగ్, వన్యప్రాణుల వేట వంటి అవినీతి, అక్రమ కలాపాలకు అడ్డుకట్ట వేసేందుకు కంకణం కట్టుకున్న అటవీశాఖ గుంటూరు జోన్. స్థాయి రాష్ట్ర ఉన్నతాధికారుల ఆదేశానుసారం రంగంలోకి దిగిన జిల్లా అటవీ అధికారి కదిరి మహబూబ్ బాషా మార్గదర్శకాలతో నెల్లూరు, రాపూరు, ఆత్మకూరు, ఉదయగిరి, కావలి రేంజ్ల పరిధిలోని క్షేత్రస్థాయి అధికారుల సారథ్యం, కింది స్థాయి అధికారులు, సిబ్బంది అనుసరిస్తున్న భాద్యతాయుతమైన పనితీరుతో ఎర్రచందనం డంపింగ్, మైనింగ్ తవ్వకాలపై నిఘా పెంచడంతోపాటు రహస్యస్థావరాలు, మార్గాలపై స్పెషల్ ఫోకస్ పెట్టారు. ప్రత్యేకించి రాపూరు. ఉదయగిరి రేంజ్ల ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోన, దుర్గం అభయారణ్యాలు, నెల్లూరు, ఆత్మకూరు, కావలి రేంజ్ల పరిధిలోని అడవి జంతువుల ఆవాస ప్రాంతాలపై ప్రత్యేక దృష్టిసారించిన అటవీ ఉద్యోగులు ఎప్పటికప్పుడు వేటగాళ్ల కదలికలపై డేగకన్నుతో గమనిస్తున్నారు. ఇదేక్రమంలో అడవుల్లో సంచరించే అపరిచిత వ్యక్తులను అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు. పోలీస్, అటవీశాఖలను సమన్వయం చేస్తూ ప్రభుత్వం ఏర్పాటు చేసిన స్పెషల్ టాస్క్ ఫోర్స్ టీమ్లు ద్వారా చేపట్టిన విస్తృతగాలింపులు, మెరుపుదాడులు, కూంబింగ్లతో ఊపిరాడక ఉక్కిరిబిక్కిరైన స్మగర్లు, మైనింగ్ మాఫీయా కొంతకాలంపాటు తమతమ అసాంఘిక కార్యకలాపాలకు సంవత్సరాలు, నెలలు కాకుండా కేవలం కొన్ని వారాల కాలవ్యవధితో మాత్రమే విరామం ఇచ్చినప్పటికీ.. అక్రమ మార్గంలో సంపాదించే నోట్లకట్టల వాసనకు అలవాటుపడిన పాతముద్దాయిలు, కరుడుగట్టిన ఆర్థికనేరస్థులు ఇంగువ కట్టిన గుడ్డ తన వాసన పోదు అన్నచందంగా తిరిగి గుట్టుచప్పుడు కాకుండా వెలుగొండల్లో తిష్ఠవేసి యథేచ్ఛగా వనాలు, వనరులను కొ గుడ్డ తన వాసన పోదు అన్నచందంగా తిరిగి గుట్టుచప్పుడు కాకుండా వెలుగొండల్లో తిష్టవేసి యథేచ్ఛగా వనాలు. వనరులను కొల్లగొట్టి సొమ్ముచె సుకునేందుకు కూలీలను కూడగట్టే ప్రయత్నాల్లో ఉన్నట్లు సమాచారం. అక్రమార్కుల దురాగత చర్యలకు ముకుతాడు వేసేందుకు ముందస్తు శ్యంతో హదులతో కూడిన బౌండరీలు, కందకాలు (ఫెన్సింగ్) ఏర్పాటు చేయడంతోపాటు ఆయా ఎర్రచందనం ఆధారిత రేంజ్ల పరిధిలోని అటవీ తనిఖీ కేంద్రాలు (ఠాణాలు) వద్ద సీసీకెమెరాల ఏర్పాటుతో నిఘా ముమ్మరం చేస్తున్నారు. ఇదేక్రమంలో సహజ వనరులు. వనసంపద, వన్యజాతులను వెంటాడుతున్న అగ్గిముప్పును తప్పించేందుకు ఆయా రేంజ్లకు చెందిన క్షేత్రాధికారుల మార్గదర్శకాలతో సారథ్యపు భాద్యతలు తీసుకున్న డిప్యూటీ రేంజ్, సెక్షన్ ఆఫీసర్ స్థాయి అధికారులు ముందస్తు జాగ్రత్త చర్యగా ఫారెస్ట్ బీట్, అసిస్టెంట్ బీట్ ఆఫీసర్ల పర్యవేక్షణలో ఫైర్ వాచరు, స్ట్రైకింగ్ ఫోర్స్, బేస్ క్యాంప్ సిబ్బందిని అప్రమత్తం చేస్తున్నారు. దీంతో అగ్గిముప్పు నివారణ చర్యలు ఆశాజనకంగా కనిపిస్తున్నాయి. ప్రభుత్వ మార్గదర్శ కాలను శిరోధార్యంగా భావిస్తూన్న అటవీశాఖ అభివృద్ధి. పరిరక్షణలో ఎంతో చిత్తశుద్ధితో పురోగభివృద్ధి దిశగా ముందుకెళుతున్న అటవీ అధికారుల పనితీరుపై జిల్లావాసుల నుంచి సర్వత్రా అభినందనలు వ్యక్తమవుతున్నాయి.

### కనుమరుగవుతున్న ప్రకృతి రమణీయత

ప్రముఖ పుణ్యస్థలమైన పెంచలకోన క్షేత్రంలోని యూకో టూరిజం, అభయారణ్యం, ఉదయగిరి దుర్గం అభయారణ్యాల ప్రాంతాల్లో అలరించే జంతుజాతులు, ప్రకృతి అందాల రమణీయ దృశ్యాలతో కమనీయంగా కనువిందు చేస్తున్నసెలఏరుబీ పచ్చదనంతో నిండిన వృక్షసంపద అక్రమార్కుల గొడ్డలివేటు, రంపపు కోతలతో కనుమరుగయ్యే పరిస్థితులకు దారితీస్తున్నాయి. దీంతో మరో అడుగు ముందుకేసిన అటవీఅధికారులు వృక్షసంపదను హరించుకుపోకుండా కాపాడుకునేందుకు స్పెషల్ మానిటరింగ్ చర్యలతో కార్యాచరణ వైపు సంసిద్ధులవుతున్నారు.

## ప్రభుత్వ ప్రోత్సాహంతో అక్రమాలకు చెక్..

**▸ జిల్లా అటవీ అధికారి కదిరి మహబూబ్ బాషా**



రాష్ట్రప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహం. ఉన్నతాధికారులు దిశ నిర్దేశిత మార్గదర్శకాలతో ఎర్రచందనం, మైనింగ్, అడవిజంవుల వేట వంటి అక్రమ కార్యకలాపాలకు శాశ్వితంగా చెక్ పెట్టేందుకు అవసరమైన ప్రణాళికలతో ముందుకెళుతున్నాం. అత్యంత కఠినతరమైన అటవీరక్షణ చట్టాలను ఉల్లంఘిస్తే నాన్బెయిలబుల్ కేసులతో భారీ మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుంది. స్మగ్లర్లు, మైనింగ్ మాఫియా, వేటగాళ్లు పరివర్తన చెందాలి. పర్యావరణ సమతుల్యతను కాపాడుకోవడంలో అత్యంత కీలకమైన ప్రకృతి వనసంపద, వనరులను కాపాడుకోవడంలో భాగస్వాములు కావాలి. అవివేకం, అజ్ఞానం, అవగాహన లోపం వల్ల ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించే చెట్లను గొడ్డలి వేటు, రంపపు కోతలతో నెలకూలుస్తూ మానవ మనుడ తోపాటు సకల జీవరాశులకు ఆధారమైన ప్రకృతి వనరులు సహజ సిద్దమైన వృక్ష సంపదను హరించివేస్తూ ఆర్థిక వనరులను దెబ్బతీస్తున్న అసాంఘిక శక్తిల కలాపాలపై కట్టుదిట్టమైన నిఘా చర్యలు ముమ్మరం చేశామని. అందులో భాగంగానే ప్రణాళికా బద్దంగా నిరంతర నాకాబంధీ తనిఖీలు, ఆయా ప్రాంతాల్లోని తనిఖీ కేంద్రాల వద్ద నిఘానేత్రాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.

## చిత్తశుద్ధితో పనిచేస్తున్నాం..

**▸ నెల్లూరు రేంజ్ ఆఫీసర్ ఎస్ మాల్యాద్రి**



అడవితల్లి ప్రసాదించిన సంపదను పరిరక్షించుకునేందుకు అన్నిస్థాయిల అటవీ ఉద్యోగులంతా చిత్తశుద్ధితో పనిచేస్తున్నాం. ఎర్రచందనం, మైనింగ్, వన్యప్రాణి ఆధారిత రేంజ్ కావడంతో స్మగ్లరు, మాఫియా, వేటగాళ్ల కదలికలపై డేగకన్నుతో నిఘా ఉంచామన్నారు. వేసవి సీజన్ నేపథ్యంలో అగ్గి ముప్పును నియంత్రించేందుకు ప్రత్యేక యాక్షన్ప్తో అటవీ అధికారులు, సిబ్బంది. బేస్క్యాంప్, ఫైర్ వాచర్లను అప్రమత్తం చేయడం జరిగిందన్నారు. ఎట్టిపరిస్థితుల్లోనూ అక్రమ మైనింగ్ తవ్వకాలు, వన్యజాతుల వధ, వృక్షసంపద గొడ్డలి వేటుకు గురికాకుండా కాపాడుకోవాలన్నదే ముందున్న లక్ష్యం. ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహం, ఉన్నతాధికారుల దిశ నిర్దేశిత మార్గదర్శకాలు, సహోద్యోగులు, ప్రజల భాగస్వామ్యాలతో నూరుశాతం పురోగభివృద్ధి పథంలో ముందుకెళతాం.



## పచ్చదనం పరిరక్షణకు పెద్దపీట..

**▸ రాపూరు రేంజ్ ఆఫీసర్ పందిళ్ల రవీంద్రబాబు**



సహజసిద్ధమైన ప్రకృతి వనరుల సంరక్షణలో ప్రజలు భాగస్వాములు కావాల్సిన అవసరం ఉందని. పర్యావరణ సమతుల్యతను కాపాడుకునే లక్ష్యంతో నేడు మనం నాటి, పెంచి పోషించే మొక్కలు.. భావి తరాల నాటికి మహావృక్షాలుగా ఎదుగుతాయని, ఆరోగ్యకరమైన సమాజాభివృద్ధికి ఎంతగానో దోహదపడుతాయని అటవీశాఖ రాపూరు రేంజ్ ఆఫీసర్ పందిళ్ల రవీంద్రబాబు తెలిపారు. అభయారణ్యాల్లోని అమాయక వన్యప్రాణులను కాపాడుకునేందుకు కట్టుదిట్టమైన భద్రతా చర్యలతో సిబ్బందిని అప్రమత్తం చేయడం జరిగిందని, అందులో భాగంగానే అడవి జంతువుల ఆవాస ప్రాంతాలు. నీట వనరులు. పచ్చిక బైళ్లలో నిఘా ముమ్మరం చేయడం జరిగిందన్నారు. సిబ్బంది కొరత ఉన్నప్పటికీ జిల్లా అటవీ అధికారి కదిరి మహబూబాబాషా మార్గదర్శకాలతో ఉన్న సిబ్బందికే సర్దుబాటు డ్యూటీలు వేస్తూ ఎక్కడ కూడా సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. అటవీ వనాలు. సహజ వనరుల సంరక్షణతో పచ్చదనం పరిరక్షణకు పెద్దపీట వేస్తున్నాం. ఎర్రచందనం, వన్యప్రాణి అధారిత రేంజ్ కావడంతో అనుక్షణం డేగకన్నుతో పర్యవేక్షిస్తున్నాం. ఎర్రచందనం డంపింగ్, మైనింగ్ తవ్వకాలపై నిఘా పెంచడంతోపాటు రహస్యస్థావరాలు, మార్గాలపై నిఘా ఉంచాం. స్మగ్లర్లు ఎన్నిరకాలుగా పంథాలు మార్చిన వ్యూహాత్మకంగా పసిగట్టి తిప్పికొడతాం. ప్రభుత్వ ప్రోత్సాహం, ఉన్నతాధికారుల ఆదేశిత మార్గదర్శకాలు. సహచర ఉద్యోగుల సహకారం, ప్రజల భాగస్వామ్యంతో నూరుశాతం లక్ష్యాలను పూర్తిచేసి పచ్చదనపు ప్రగతిని వనదేవతకు కానుకగా సమర్పిస్తాం.

# ట్రాన్స్ ఫార్మర్స్ ఫెయిల్యూర్స్‌పై దృష్టిసారించాలి

- సోలార్ విద్యుత్ వినియోగంపై విస్తృతంగా ప్రచారం
- వాట్సాఫ్ గవర్నర్ 9552300009 ద్వారా అన్నిరకాల సేవలు
- విద్యుత్‌శాఖ పర్యవేక్షక ఇంజనీరు విజయన్



**నెల్లూరు/వేదాయపాళెం, మేజర్‌న్యూస్ :** ఏపీ దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ నెల్లూరు జిల్లాల్లోని క్షేత్రస్థాయిలో ఎక్కువగా ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్స్ ఫెయిల్యూర్స్‌పై దృష్టిసారించి తక్షణ చర్యలతో తగ్గించాలని విద్యుత్‌శాఖ పర్య వేక్షక ఇంజనీరు విజయన్ ఆదేశించారు. శని వారం ఆయన మాట్లాడుతూ.. విద్యుత్ సమస్య లకు తక్షణ పరిష్కారం దిశగా రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వాట్సాఫ్ గవర్నర్ 9552300009 ద్వారా అన్నిరకాల విద్యుత్ సేవలు పొందే అవ కాశం ఉంటుందన్నారు. వాట్సాఫ్ గవర్నర్ నెంబరు 9552300009ను ప్రతి ఒక్కరూ తమ తమ మొబైల్స్లో ఫీడ్చేసుకోవాలని సూచించారు. ఆయా ప్రాంతాల్లోని విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లపై సబేస్టేషన్/ లైన్‌మెన్ మొబైల్ నెంబర్లు నెలాఖరు లోపు రాయాలన్నారు. ప్రస్తుతం క్యూఆర్కోడ్తో విద్యుత్ బిల్లులు ఇవ్వడం జరిగిందని వినియోగ దారులు స్కాన్ చేసి సులభరీతిన బిల్లులు చెల్లించవచ్చున్నారు. ఉమ్మడి నెల్లూరు జిల్లాల్లో సోలార్ విద్యుత్ వినియోగంపై విస్తృతంగా ప్రచారం చేస్తున్నామని, ప్రజలు అవగాహన పెంచుకొని సౌరవిద్యుత్ వాడకం వైపు అడుగులు వేయాలని, విజన్-2047లో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. విద్యుత్ సంస్థకు రావాల్సిన పెండింగ్ బకాయిలపై దృష్టిసారించా లని, వసూళ్ల ప్రక్రియను వేగవంతం చేయాలని, డీసీ లిస్టు పక్కాగా చేయాలని, ట్రాన్స్‌ఫార్మర్ మెయింటెయిన్స్ ప్రతిరోజు క్రమం తప్పకుండా చేయాలని సూచించారు. ఆయా సెక్షన్ల అసి స్టెంట్ ఇంజనీర్లు ఫీల్డ్ వర్క్ ద్వారా వాస్తవ పరిస్థితులు తెలుసుకొని అందుకనుగుణంగా వినియోగదారులకు నాణ్యమైన సేవలందించా లని. వినియోగదారునికి సంతృప్తికర సేవలం దించగలిగినప్పుడే సంస్థకు మంచి పేరు వస్తుం దన్నారు. ఈ సమావేశంలో పీఎం సూర్యఘర్ పథకం నోడల్ ఆఫీసర్ శేషాద్రి బాలచంద్ర, సీనియర్ అకౌంట్స్ ఆఫీసర్ మురళి, నెల్లూరు టౌన్, రూరల్, కోవూరు, ఆత్మకూరు, కావలి విద్యుత్ ఆపరేషన్ డివిజన్ల ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు మన్నేపల్లి శ్రీధర్, ఆడేపూడి సోమ శేఖర్ రెడ్డి, రమేష్ చౌదరి, శ్రీనివాసులు, బెనర్జీ, ట్రాన్స్‌ఫార్మర్స్, కన్స్ట్రక్షన్ డివిజన్ల ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు లక్ష్మీనారాయణ, పరందామయ్య, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, అసిస్టెంట్ ఇంజనీరు అసిస్టెంట్ అకౌంట్స్ ఆఫీసర్లు జూనియర్ అకౌంట్స్ ఆఫీసర్లు పాల్గొన్నారు.

## పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోండి

- డాక్టర్ కిరణ్ రిషిత సూచన



**పొదలకూరు, మేజర్‌న్యూస్ :** పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవచ్చని కో లోకోటెడ్ వైద్యురాలు డాక్టర్ కిరణ్ రిషిత అన్నారు. పొదలకూరు రామ్ నగర్ గేట్ సెంటర్ లోని బీసీ బాలికల వసతి గృహాన్ని శనివారం ఆమె సందర్శించారు. వసతి గృహం లోని అన్ని రూములు, పరిసరాలను, వంటగదిని, స్నానపు గదులను పరిశీలించి అన్ని పరిశుభ్రతగా ఉన్నట్లు గుర్తించారు. స్టోర్ రూమ్ సందర్శించి కొన్ని డబ్బాలపై మూతలు లేకుండా ఉండటాన్ని గమనించి మూతలు పెట్టుకోవాలని హాస్టల్ సిబ్బందికి సూచించారు. అనంతరం విద్యార్థులకు వ్యక్తిగత పరిశుభ్రత మరియు సీజనల్ గావచ్చు కీటక జనిత వ్యాధులు, నీటి ద్వారా వచ్చు వ్యాధుల గురించి అవగాహన కల్పించారు. శుద్ధి చేసిన నీటిని మాత్రమే తాగాలని సూచించారు. కార్యక్రమంలో ఆరోగ్య సహాయకులు కామాక్షమ్మ, వెంకటేశ్వర్లు, అరుణ, ఆశా కార్య కర్తలు రమణమ్మ, పెంచల నర్సమ్మ, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

# ఆషాడ మాసం.. గోరింటాకుతో ఆనందం



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** ఆషాడ మాసం వచ్చిందంటే స్త్రీలకు మంచి ఆనందంగా ఉంటుంది గోరింటాకుతో మురిసిపోతూ ఉంటారు చాలామంది ఆడవారు తమ చేతిలో గోరింటాకు పెట్టుకుని మురిసిపోతూ ఉంటారు గోరింటా పూచింది కొమ్మా లేకుండా అని పాడుకుంటూ అందంగా మురిసిపోతారు. మిగతా రోజుల్లో గోరింటాకుపై ఇష్టం లేకపోయినా ఆషాడమాసంలో ప్రతి మహిళా తమ చేతులు కాళ్లకు అందంగా గోరింటాకు పెట్టుకుంటారు. ముచ్చట పడుతూ ఉంటారు. మన వాతావరణం ప్రకారం ఆషాడ మాసంలో వర్షాలు పడుతుంటాయి. వాతావరణం చల్లగా మారుతుంది సూక్ష్మ క్రిములు పెరిగి అంటూ రోగాలు వ్యాపిస్తాయి. వాతావరణం చల్లగా మారుతుంది. సూక్ష్మజీవులు పెరిగి పంట రోగాలు వ్యాపిస్తాయి. అయితే వర్షాలు ఎక్కువగా కురవడం వల్ల వాతావరణం చల్లబడుతుంది కానీ మన శరీరం లోని వేడి అలానే ఉంటుంది. బయట వాతావరణానికి సమానంగా మన శరీరం మారదు దీంతో సమస్యలు వచ్చే అవకాశం ఉంటుంది గోరింటాకు లో వేడిని తగ్గించే గుణం ఉంటుంది. అంతేకాకుండా రోగనిరోధక శక్తిని పెంచి రక్త ప్రసరణ సక్రమంగా జరిగేలా చేస్తుంది. అందుకే ప్రతి ఒక్కరూ ఈ సమయంలో గోరింటాకు పెట్టుకోవాలని చెబుతుంటారు మరో ముఖ్య కారణం ప్రతి స్త్రీ ఎక్కువగా డిటర్జెంట్లు సర్ఫులను వాడుతుంటారు గనుక వారి గోళ్ళలో నీరు ఎక్కువగా చేరి సమస్యలు వచ్చే అవకాశం ఉంటుంది. ఈ సమస్య నుంచి బయటపడేందుకు గోరింటాకును పెట్టుకుంటారు. గోరింటా ఎర్రగా పండాలంటే కొన్ని చిట్కాలు వాడాలి గోరింటాకులో నిమ్మరసం కలపాలి వేటితోపాటు గోరింటాకును రుబ్బేటప్పుడు రవ్వంత చింతపండు వేసిన మంచి ఉపయోగం ఉంటుంది గోరింటాకు పెట్టుకున్నాక అది పూర్తిగా ఎండిపోయి రాలేందుకు సిద్ధంగా ఉన్నప్పుడు తీసేయాలి తీసిన వెంటనే చేతులు శుభ్రం చేసుకోవద్దు శుభ్రం చేసుకున్న తర్వాత కొద్దిగా నూనె చేతులకు తీసుకొని పూసుకోవాలి ఇలా చేస్తే ఎర్రగా పండుతుంది.

## తెలుగు భాషను పాలనాభాషగా పటిష్టంగా అమలు చేయాలి



**జలదంకి, మేజర్‌న్యూస్ :** తెలుగు భాషను పాల నాభాషగా పటిష్టంగా అమలు చేయా లని లోక్ సత్తా ఉద్యమ సంస్థ సమన్వయ కమిటీ సభ్యులు ఎం.మాలకొండ రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. మండలంలోని విలేక రులతో ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వ పాలన కార్యక్రమాలన్నీ తెలుగు లోనే నిర్వహించాలన్నారు. ప్రాథమిక విద్య ను మాతృభాషలో కనీసం 30శాతం అభ్య సించుకుంటే అది మృత భాషగా మారుతుందని యునెస్కో హెచ్చరిం చిందన్నారు. జిల్లాలో అధికార భాష శాఖల ఏర్పాటు చేసి తీరుతిన్నెలపై పరిశీలించాలని కోరారు. రచయితలు కవులు కళాకారులు మేధావులు తెలుగు భాషకు వన్ని తెచ్చే విధంగా కృషి చేయాలన్నారు. వ్యవహారిక భాష పితామహుడు గిడుగు రామ్మూర్తి పంతులు వారిని స్ఫూర్తిగా తీసుకొని భాష పరిరక్షణకు రాష్ట్ర తెలుగు అధికార భాషా సంఘం ప్రత్యేకమైన చర్యలు తీసుకొని నిరంతరం కృషి చేయాలని కోరారు.

# యూరియా కొరత నివారించండి



**బుచ్చిరెడ్డిపాలెం, మేజర్‌న్యూస్ :** జిల్లాలో వరిపంట సాగు విస్తరణంగా జరుగుతుంది. రైతుల అవసరాలకు తగ్గట్టుగా యూరియా సప్లయ్ లేకపోవడంతో రైతాంగం తీవ్ర ఆందోళనలో ఉన్నారు. వ్యవసాయ అధికారులు జిల్లా అవసరాలకు తగ్గట్టుగా ముందస్తు ఏర్పాటు చేయకపోవడంతో ఈ పరిస్థితి నెలకొందని కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ముత్యాల గురునాధం అన్నారు. శనివారం సిపిఎం పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. ప్రభుత్వం రెండో పంట కింద 3,50,000 ఎకరాలను సాగు నీరు అందిస్తామని తెలిపారు. దాంతో జిల్లా రైతులు సంతోషించి వరి పంటను సాగు చేసేందుకు పూనుకొన్నారు. ఇప్పటికే సుమారు రెండు లక్షల ఎకరాల్లో వరి నాట్లు పూర్తి చేసుకున్నారు. మరో రెండు లక్షల ఎకరాల్లో నారుయాతులకు సిద్ధంగా ఉన్నారు. ఈ సమయంలో భూమికి కావలసిన యూరియా తో పాటుగా కాంప్లెక్స్ ఎరువులు అవసరం. కానీ రైతులకు డిమాండ్ తగ్గట్టుగా ఎరువులు దుకాణాల్లో రసాయనిక ఎరువులు అందుబాటులో లేక అరకొరా వస్తున్న యురియాకి రైతులు రోజుల తరబడి క్యులైన్‌లో ఉండాల్సి వస్తుంది. వారిచ్చే ఒకటి రెండు కట్టలతో ఏ విధంగా సాగు చేయాలో తెలియక రైతులు ఆందోళనలో ఉన్నారు. అధికార బీజేపీ కేంద్ర ప్రభుత్వం ఉత్తరాది రాష్ట్రాలకు మాత్రం ఎక్కువ మోతాదులో ఎరువులు సప్లై చేస్తూ దక్షిణాది రాష్ట్రాలకు కృత్రిమ కొరత సృష్టిస్తుందని అన్నారు. కూటమి ప్రభుత్వం వెంటనే చొరవ తీసుకొని కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి రైతులకు సకాలంలో రసాయనికి ఎరువులు అందించాలని ఆయన కోరారు. లేనిచో రైతన్నల తరఫున తాము రోడ్డు ఎక్కాల్సి వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో చల్లకొలుసు మల్లికార్జున పాల్గొన్నారు.

## మాజీ మంత్రిని పరామర్శించిన గ్రామప్రజలు



**బుచ్చిరెడ్డిపాలెం, మేజర్‌న్యూస్ :** ఇటీవల మాజీ మంత్రి నల్లపరెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి ఇంటిపై తెలుగుదేశం పార్టీ గూండాలు చేసిన దాడిలో నల్లపరెడ్డి ఇల్లు మొత్తం ధ్వంసం అవడంతో బుచ్చిరెడ్డిపాలెం మండలం పెనుబల్లి గ్రామం నుంచి పెద్ద ఎత్తున మహిళలు నల్లపరెడ్డి నివాసానికి చేరుకొని ఘటన స్థలాన్ని మొత్తం చూసి తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు మాజీ మంత్రి నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డిని, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారి సంఘీభావాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తాళ్ల వెంకటేశ్వర్లు, గుమ్మా భాస్కర్, కోరికల చంద్రశేఖర్, నన్నం వెంక టేష్, దామర్ల మధు, ఏడుకొండలు, పానేటి సీనయ్య, గుది పెంచలయ్య, మద్దెల మోహన్, స్థానిక వైసిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# 22 ఏళ్ల యువతికి అరుదైన ఊపిరితిత్తుల ఆపరేషన్

## స్టెంట్ వేసి ప్రాణాలు కాపాడిన మెడికవర్ హాస్పిటల్స్ వైద్యులు




**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** ఊపిరితిత్తులకు సంబంధించి అరుదైన చికిత్స అందించి 22 ఏళ్ళ యువతి ప్రాణాలను మెడికవర్ హాస్పిటల్స్ వైద్యులు కాపాడారు. జిల్లా చరిత్రలో తొలి సారిగా ఒక ప్రత్యేక శ్వాసనాళ చికిత్స చేసి, 22 ఏళ్ల యువతికి నూతన జీవితం అందించారు. శనివారం మెడికల్ హాస్పిటల్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కన్సల్టెంట్ ఇంటర్వెన్షనల్ పల్మోనాలజిస్ట్ డా. కాటంరెడ్డి కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ కడప జిల్లాలోని బుద్వేల్ ప్రాంతానికి చెందిన యువతికి తీవ్రమైన ఊపిరితిత్తి సమస్య, నిరంతరం దగ్గుతో హాస్పిటల్ కు తీసుకువచ్చారన్నారు. పరీక్షల్లో ఆమె ఎడమ ఊపిరితిత్తి ప్రధాన నాళం టీబీ తర్వాత వచ్చిన సంక్లిష్టత వల్ల దాదాపు పూర్తిగా మూసుకుపోయిందని తేలిందని తమ వైద్య బృందం ఎంతో నైపుణ్యంతో, ఖచ్చితత్వంతో కూడిన చికిత్సను చేసామన్నారుమ్ మొదట మూసుకుపోయిన ఆ నాళాన్ని రీకెనలైజేషన్ ద్వారా విజయవంతంగా తిరిగి తెరిచామన్నారు. ఆ తరువాత ఆ మార్గం ఎల్లప్పుడూ తెరిచి ఉండేలా సిలికాన్ స్టెంట్ ను జాగ్రత్తగా అమర్చామని. దీని ఫలితంగా తక్షణమే ఆమె ఎడమ ఊపిరితిత్తికి గాలి అంది, శ్వాస సమస్య నుండి ఆమెకు గొప్ప ఉపశమనం లభించిందన్నారు. నెల్లూరు, తిరుపతి, చిత్తూరు, కడప, ప్రకాశం జిల్లాల్లో ఇలాంటి అత్యాధునిక ఎయిర్వే చికిత్సను మొదటిసారి చేయడం మాకు ఎంతో గర్వంగా ఉందని కౌశిక్‌రెడ్డి తెలిపారు. ఈ ప్రక్రియకు అత్యంత ఖచ్చితత్వం, ప్రత్యేక పరికరాలు అవసరమని పెద్ద నగరాలకు వెళ్లకుండానే ఇక్కడే ఇలాంటి ఉన్నత స్థాయి చికిత్సను అందించగలుగుతున్నందుకు మేము చాలా సంతోషిస్తున్నామన్నారు. ప్రస్తుతం ఆ యువతి ఎటువంటి ఇబ్బంది లేకుండా ఊపిరి పీల్చుకుంటూ ఆరోగ్యంగా ఉంది. ఈ అద్భుతమైన విజయంతో మెడికవర్ హాస్పిటల్ నెల్లూరు జిల్లాలో ఊపిరితిత్తులు, శ్వాసనాళ సంబంధిత అత్యాధునిక చికిత్సలను అందించడంలో విశ్వసనీయ కేంద్రంగా నిలుస్తోందన్నారు. ఈ మీడియా సమావేశంలో క్లస్టర్ హెడ్ జి రంజిత్ రెడ్డి, సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ సెంటర్ హెడ్ లావణ్య, క్యాన్సర్ హాస్పిటల్ సెంటర్ హెడ్ పవన్, డాక్టర్ రంగనాథన్ తదితరులు పాల్గొన్నారు.

# రియల్ ఎస్టేట్ వ్యాపారంలో.. మోసగాళ్ల భరతం పడతాం



**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** రియల్ ఎస్టేట్ వ్యాపారుల సంక్షేమ సంఘం రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో రియల్ ఎస్టేట్ వ్యాపారం పేరుతో నకిలీ డాక్యుమెంట్లతో మోసం చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ శనివారం ఉదయం 11 గంటలకు నెల్లూరు నగర డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ అధికారి, వేదాయపాలెం పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్‌ఫెక్టర్‌కు వినతిపత్రాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో రియల్ ఎస్టేట్ వ్యాపారుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ముక్కు రాధాకృష్ణ గౌడ్ మాట్లాడుతూ.. నెల్లూరు నగరంలో ఎన్నో సంవత్సరాలుగా రియల్ ఎస్టేట్ వ్యాపారం ఎంతో హుందాగా కొనుగోలు, అమ్మకాల్లో జరుపుకుంటూ ప్రాపర్టీలు అమ్మకందారులు కొనుగోలుదారులు మధ్యవర్తులు కలసి మెలసి మంచి సహృద్భావ, ప్రేమపూర్వక వాతావరణంలో ఎంతో నమ్మకంతో, విలువలతో కూడిన వ్యాపారం జరుగుతూ ఉండేదని నేడు కొంతమంది మోసగాళ్లు, చీడపురుగులు, నయవంచకులు రియల్ ఎస్టేట్ వ్యాపారంలో ప్రవేశించి ప్రజలను నిట్ట నిలువునా మోసం చేస్తూ అవినీతి అక్రమాలకు పాల్పడుతూ అక్రమ ధనార్జనే ధ్యేయంగా మూడు నకిలీ డాక్యుమెంట్లు, ఆరు దొంగ ప్లాట్లు అన్నట్లుగా దొంగ డాక్యుమెంట్లు సృష్టించి తమవి, తమవారివి, కాని ప్లాట్లను నకిలీ డాక్యుమెంట్లతో తమవి, తమవారివిగా సృష్టించి ప్లాట్లను చలామణిలో తెస్తూ కొంత మంది మాఫియాగా ఏర్పడి అమ్మ కాలుకు పాల్పడుతూ విచ్చలవిడిగా చలరేగిపోతున్నారని అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. రియల్ ఎస్టేట్ వ్యాపారుల సంక్షేమ సంఘం దృష్టికి ఇటీవల అలాంటి ఒక ముఠా సభ్యుడైన బోయిల్ల. కృష్ణారెడ్డి సన్నాఫ్ వెంకటేశ్వర్ రెడ్డి అను అతను చేస్తున్న మోసాలలో కొన్ని తమ దృష్టికి వచ్చాయని అందులో ఒకటి కందుకూరు శ్రీనివాసులు సన్నాఫ్ ఆదిశేషయ్య అను అతనికి దొంగ ప్లాట్లను విక్రయించి దొంగ డాక్యుమెంట్లతో ప్లాట్లను అమ్మ చూపారని, డబ్బులు కట్టించుకున్న తర్వాత ప్లాటును రిజిస్ట్రేషన్ చేయకుండా మొహం చాటేసి మోసం చేశారని ఇదేమని అడిగితే దౌర్జన్యం చేస్తూ చంపుతామని బెదిరిస్తున్నారని తేరా ఆ ప్లాటుకు సంబంధించిన వివరాలు సేకరించగా ఒరిజినల్ ఓనర్లు ఉన్నట్లు తమ విచారణలో తేలిందని వారు సైతం ఈ నకిలీ ముఠాపై కోర్టులో దావా వేసినట్లు తాము గుర్తించామని కావునపై విషయాలన్నీ కూడా సంబంధిత పోలీస్ అధికారులు దృష్టికి తీసుకెళ్లామని తద్వారా బాధితుడికి తగు న్యాయం చేయాలని కోరామని చెప్పారు. మునుముందు ఇంకా వీటిపైపై అధికారుల దృష్టికి తీసుకెళ్తామని అవసరమైతే న్యాయపోరాటం చేస్తామని దోషులను కఠినంగా శిక్షించే వరకు పోరాడుతామని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో రియల్ ఎస్టేట్ వ్యాపారుల సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కె.దనేష్ నాయుడు జిల్లా అధ్యక్షులు కే.శ్రీనివాసులు జిల్లా నాయకులు జే.అవినాష్, ఎం.రవి ఇతర నాయకులు పాల్గొన్నారు.

# హత్య జరిగిన ప్రదేశాన్ని పరిశీలించిన డీఎస్పీ



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** ఉదయగిరి పట్టణంలోని ఆల్ ఖైర్ ఫంక్షన్ హాల్లో శుక్రవారం రాత్రి హత్య జరిగిన ప్రదేశాన్ని శనివారం కావలి డీఎస్పీ శ్రీధర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన విలేఖరులతో మాట్లాడుతూ.. ఫంక్షన్ హాల్ నిర్మాణంలో చోటుచేసుకున్న ఆస్తి, ఆర్థిక లావాదేవీల వల్లే షేక్ మహ్మద్ హమీద్‌ను ఉమర్ అలీ, హనీఫ్‌లు మారణాయుధాలతో దాడి చేసి హతమార్చారన్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. హమీద్ను హత్య చేయడంలో వారిద్దరితోపాటు ఇంకా ఎవరైనా ఉన్నారనే కోణంలో విచారణ జరు పుతున్నామన్నారు. నిందితుల కోసం రెండు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి గాలింపులు చర్యలు చేపడుతున్నామన్నారు. త్వరలో నిందితులను అదుపులోకి తీసుకొంటామన్నారు. ఈ కార్యక్రమంలో కలిగిరి సీఐ వెం కటనారాయణ, ఎస్సైలు కర్నాటి ఇంద్రసేనారెడ్డి, ఆల శ్రీను, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నేడు విక్రమ సింహపురి ఉత్సవ సమితి సమావేశం

**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** విక్రమ సింహపురి గణేష్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో 2025 ఆగస్టు 27వ తేదీ వినాయక చవితిసందర్భంగా జరిగే ఉత్సవాల కోసం విస్తృతస్థాయి కార్యకర్తల సమావేశం జూలై 13వ తేదీ ఆదివారం ఉదయం 10గంటలకు నెల్లూరు ట్రంకు రోడ్డు శివాజీ సెంటర్ టీవీఎస్ కళ్యాణ సదన్ నందు జరుగును. తామెల్లరు తప్పక హాజరు కావాలని అధ్యక్షులు పిట్టి సత్యనాగేశ్వరరావు కోరారు.

## వీఎస్ఎస్ చైర్మన్ ఎంపిక వాయిదా



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** మండలంలోని దుర్గంపల్లి ఎస్సీ కాలనీ వనసరంక్షణ సమితి చైర్మన్ ఎంపిక కోరం లేక వాయిదా వేసినట్లు డీఆర్వో మురళి, ఎఫ్ఎస్వో చిన వెంకటయ్యలు శనివారం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. 119 మంది సభ్యులకుగాను చైర్మన్ ఎంపికకు 17 మంది మాత్రమే హాజరయ్యారన్నారు. దీంతో కోరం లేకపోవడంతో చైర్మన్ ఎంపిక వాయిదా వేశామన్నారు. తదుపరి చైర్మన్ ఎంపిక ఎప్పుడు నిర్వహించేది ప్రకటిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్బీవోలు బచ్చల వెంకటేశ్వర్లు, లక్ష్మీప్రసన్న, ఫడ్స్ స్వచ్ఛంద సంస్థ సభ్యులు ఇత్తడి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఐగా బాధ్యతలు చేపట్టిన జె.మాల్యాద్రి



**కొండాపురం, మేజర్‌న్యూస్ :** శనివారం కొండాపురం ఎస్ఐ గా శనివారం బాధ్యతలు చేప ట్టిన గాజుల మాల్యాద్రి అలాగే కొండాపురం మండల టీడీపీ నాయకులు స్వాగతం పలికి శాలువాతో సత్కరిం చారు. ఈ సందర్భంగా మాజీ మండల ఉపాధ్యక్షుడు పోలినేని చంద్రబాబు మాట్లాడుతూ.. మండలంలో ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా ఉండేటట్టు పార్టీలకు అతీతంగా సేవలందించాలని ఆయన కోరారు. ఆయన వెంట గద్దె రాగయ్య సత్యవొలు చెరువు అధ్యక్షుడు మద్దసాని శ్రీనివాసులు శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.

## మాలేపాటి నాగేశ్వరరావును సన్మానించిన యూత్




**బోగోలు, మేజర్‌న్యూస్ :** బోగోలు మండలం విశ్వనాధరావు పేట పంచాయతీ కొత్తూరు గ్రామంలో గత కొంత కాలంగా కరెంట్‌లో వోల్టేజ్ సమస్యతో గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గ్రామ యువత సమస్యను టీడీపీ మండల అధ్యక్షుడు మాలేపాటి నాగేశ్వర రావు వివరించగా శాసనసభ్యులు దగుమాటి వెంకటక్రిష్ణారెడ్డి దృష్టికి తీసుకుపోగా అధికారులతో మాట్లాడి గ్రామంలో వోల్టేజ్ సమస్యను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. సమస్యకు పరిష్కారం చూపి నూతన ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటుకు కృషి చేసిన మాలేపాటి నాగేశ్వరావును గ్రామ యువత ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు మాలేపాటి నాగేశ్వరావు మాట్లడుతూ కొత్తూరు గ్రామం అభివృద్ధి చెందేందుకు అన్ని విధాల కృషి చేస్తానని ఆయన తెలిపారు.

# అంబరాన్నంటిన మంత్రి ఆనం జన్మదినోత్సవ సంబరాలు

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు పట్టణంలోని బివిఎస్ఆర్‌సెంటర్‌లో గురువారం రాత్రి రాష్ట్ర దేవాదాయశాఖామంత్రి ఆనం రామనారాయణరెడ్డి జన్మదినోత్సవ వేడుకలను అత్యంత ఘనంగా అంబరాన్నంటే సంబరాలు నిర్వహించారు. ఆనం జన్మదినోత్సవం సందర్భంగా ఉదయం రక్తదానం, అన్నదానం, రోగులకు రొట్టెలు, పండ్లు పంపణీ తదితర కార్యక్రమాలు నిర్వహించారు. రాత్రి బివిఎస్ఆర్‌సెంటర్‌లో పట్టణ తెలుగుదేశం అధ్యక్షుడు తుమ్మల చంద్రారెడ్డి ఆధ్వర్యంలో దిక్కులు పిక్కటిల్లేలా, ఆకాశంలో మిరుమిట్లు గొలిపేలా పెద్దఎత్తున బాణాసంచా కాల్చి మోతమోగించారు. కేక్‌కట్ చేసి ఒకరికొకరు తినిపించుకోవడంతోపాటు అందరికీ పంచిపెట్టారు. తమ నాయకుడు, ప్రజానాయకుడు ఆనం రామనారా యణరెడ్డికి జన్మదినోత్సవ శుభాకాంక్షలని, ఆయన నిండు నూరేళ్ళ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో, అష్టైశ్వర్యాలతో విలసిల్లాలని, మరిన్ని ఉన్నత పదవులు అలంకరించాలని వారు ఆకాంక్షించారు. ఆనం సారధ్యంలో ఆత్మకూరు నియోజకవర్గం సర్వతోముఖాభివృద్ధి చెందనుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు పట్టణ తెలుగుదేశం అధ్యక్షుడు తుమ్మల చంద్రారెడ్డి, ప్రధానకార్యదర్శి తోడేటి వెంకటయ్య, మండల టిడిపి అధ్యక్షుడు సుంకర పెంచలచౌదరి, సీనియర్‌నాయకుడు కేతా విజయభాస్కరరెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ గోపారం వెంకటరమణమ్మ, రాష్ట్ర తెలుగుమహిళ నాయకురాలు



పులిమి శైలజారెడ్డి, మున్సిపల్ వైస్‌చైర్మెన్ షేక్ సర్దార్, ఏఎంసి మాజీ చైర్మెన్ ఇందూరు వెంకటరమణారెడ్డి, కౌన్సిలర్లు గంధళ్ళ వేణు, కొప్పోలు రమాదేవి, మాదాల శ్రీనివాసులునాయుడు, షేక్ గౌస్‌బాషా, సూరా భాస్కరరెడ్డి, పొడమేకల పెంచలయ్య యాదవ్, షేక్ మహబూబ్‌బాషా, జిల్లా తెలుగుయువత మాజీ అధ్యక్షుడు పిడికిటి వెంకటేశ్వర్లునాయుడు, టిడిపి నాయకులు గొట్టిగుండాల బుజ్జిరెడ్డి, మద్దినేని నారాయణ, పాలేటి శేషారెడ్డి, దాసరి మధుసూధనరావు, కొప్పోలు చిన్నపురెడ్డి, గోరీ షబ్బీర్, రబ్బాని, రేష్మా, వడ్లమూడి వజ్రమ్మ, కోటేశ్వరి, పెళ్ళూరు సునీత, దాసరి బాలకృష్ణ, కాపా వెంకటసుబ్బయ్య,చిన్నా,చిట్టమూరు వెంకటేశ్వర్లురెడ్డి, పలువురు తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# అంగన్‌వాడీకి అండగా రిటైర్డ్ ఉద్యోగి కుటుంబం



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు పట్టణంలోని ఎల్ఆర్‌పల్లి 1 అంగన్‌వాడీ కేంద్రానికి రిటైర్డ్ బిఎస్ఎన్ఎల్ ఉద్యోగి ఎం.సి.హెచ్. నాగయ్య కుటుంబం అండగా ఉంటూ తరచూ కొన్ని అవసరాలను తీరుస్తూ తమవంతుగా పలు వస్తువులను బహూకరిస్తుంటారు. అదే సహకారం కొనసాగిస్తూ శుక్రవారం నాగయ్య మనుమడు నాగచార్విక్ జన్మదినోత్సవం సందర్భంగా తల్లిదండ్రులు ప్రేమ్‌చంద్,దివ్యవాణి దంపతులు అంగన్‌వాడీ కేంద్రానికి చెండు చాపలను అందజేశారు. చిన్నారులకు ఉపయోగకరంగా ఉంటాయని వారు అందజేశారు. వారికి అంగన్‌వాడీ కార్యకర్త షేక్ షకీలా ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. తమ అంగన్‌వాడీ కేంద్రానికి ఇదేవిధమైన సహకారాన్ని భవిష్యత్తులో కొనసాగించాలని షకీలా కోరారు. ఈకార్యక్రమంలో అంగన్‌వాడీకేంద్ర సమాయకురాలు విజయ, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

# బాలల హక్కులకు భంగం కలిగితే కఠినచర్యలు



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** బాలలహక్కులకు భంగం కలిగితే చర్యలు కఠినతరంగా ఉంటాయని బాలలహక్కుల కమీషన్ మెంబర్ బత్తుల పద్మావతమ్మ హెచ్చరించారు. శుక్రవారం ఆమె ఆత్మకూరులోని ఏపి గురుకుల బాలికల పాఠవాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈసందర్భంగా విద్యార్థులతో మాట్లాడారు. ఏదేని సమస్యలున్నాయా అని అడిగి తెలుసుకున్నారు. వంటగది, తరగతిగదులు, ఆవరణ తదితరాలను, రికార్డులను ఆమె పరిశీలించారు. స్టాక్‌రిజిస్టర్లను కూడా ఆమె పరిశీలించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ డ్రాపవుట్స్ పిల్లలపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని, బాలబాలికలు తప్పకుండా స్కూల్ జీవితం అనుభవించాలన్నారు. అందుకు సిబ్బంది కృషిచేయాలంటూ పద్మావతమ్మ స్కూల్ ప్రిన్సిపాల్‌ను ఆదేశించారు. మెనూ రిజిస్టర్ ప్రకారం ఆహారపధార్థాలను ఆమె తనిఖీ చేశారు. విద్యార్థులపట్ల నిర్లక్ష్యం వహించినా, వారి హక్కులకు భంగం కల్గినా ఆంధ్రప్రదేశ్ బాలలహక్కుల కమీషన్ తగు చర్యలు తీసుకుంటుందన్నారు. బాలలహక్కులకు భంగం కలిగితే ఉపేక్షించేదిలేదని ఆమె హెచ్చరించారు. పాఠశాల తరగతిగదులు, ఆవరణ అపరిశుభ్రంగా ఉందని ఆమె సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థులతో ఆమె ముఖాముఖిగా మాట్లాడగా సబ్జెక్టులవారీగా తగినంతగా ఉపాధ్యాయులు లేరని, పాఠశాల ప్రాంగణంలో డంపింగ్‌యార్డు, శ్మశానవాటిక ఇబ్బందికరంగా ఉన్నాయని, డ్రైనేజి వాసన అసౌకర్యంగా ఉందని వారు తెలిపారు. మెనూప్రకారం ఆహారాన్ని అందించాలని, ఏమాత్రం తేడా వచ్చినా , నిర్లక్ష్యం జరిగినా చర్యలు తప్పవని ఆమె హెచ్చరించారు. స్కూల్లో కంప్లయింట్‌బాక్స్, ప్రహరీక్లబ్, ప్రొటెక్షన్‌కమిటీ లాంటివాటిని నిర్వహించడంలేదని, వెంటనే ఏర్పాటు చేయాలని పద్మావతమ్మ ఆదేశించారు. విద్యార్థులు ఉన్నతమైన భావాలతో ఉండాలని, అందరికీ 1098 తెలిసిఉండాలని, సెల్ఫ్‌ప్రొటెక్షన్‌స్కిల్ కలిగి ఉండాలని, అందరూ వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని, బాలలహక్కులు పూర్తిగా పొందాలని, బాలబాలికలు ఉన్నత శిఖరాలు అధిరోహించాలని పద్మావతమ్మ సూచించారు. ఈకార్యక్రమంలో జిసిడివో, స్కూల్ ప్రిన్సిపాల్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పదోన్నతి ఉపాధ్యాయుడును

# సన్మానించిన కాట్వా నాయకులు




**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఏ.పి.కాట్వా ప్రతినిధి, ఉపాధ్యాయుడు ఎస్.వి.రవిప్రసాద్ ఇటీవల ప్రధానోపాధ్యాయుడుగా పదోన్నతి పొంది సీతారామపురం మండలం బసినేనిపల్లి హైస్కూలుకు నియమితులయ్యారు. రాష్ట్ర పురపాలకశాఖామాత్యులు డాక్టర్ పొంగూరు నారాయణ, నెల్లూరు డెల్టా హాస్పిటల్ అధినేత, ప్రముఖ పల్మనాలజిస్ట్ డాక్టర్ పోకల రవి తదితరులు ఆత్మీయసమావేశంలో నిర్వహించారు. డాక్టర్ రవి తరపున గరుపూర్ణిమ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు ఎస్.వి.రవిప్రసాద్‌ను ఘనంగా సన్మానించిన కాట్వా నాయకులు డాక్టర్ బహూకరించిన మెమొంటోను కూడా అందజేశారు. ఏపికాట్వా ఉదయగిరి నియోజకవర్గ అధ్యక్షుడు శ్రీశిగ కొండయ్య, కాట్వా సభ్యులు లక్ష్మయ్య,సుబ్బరాయుడుల ఆధ్వర్యంలో ఈకార్యక్రమం నిర్వహించారు. కాట్వా రాష్ట్ర ఉపాధ్యక్షుడు కమతం సుబ్బారావు, జిల్లా అధ్యక్షుడు దోర్నాల వెంకటరామ్మోహన్, జిల్లా కమిటీ సభ్యులు హెడ్మాస్టర్ రవిప్రసాద్‌ను అభినందించారు. ఈ సందర్భంగా కమతం సుబ్బారావు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ కాపు ఉపాధ్యాయ వెల్ఫేర్ అసోసియేషన్ (ఏటికాట్వా)కు చెందిన ఉపాధ్యాయులు పదోన్నతిపొందినా, బదిలీ అయినా సన్మానించడం, అభినందించడం ఆనవాయితీగా సాగిస్తున్నామన్నారు. అందరం సమిష్టిగా అసోసియేషన్ బలోపేతానికి, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి, న్యాయమైన కోర్కెల సాధనకు కృషి చేస్తుంటామన్నారు. తమ అసోసియేషన్ జిల్లా వ్యాప్తంగా దినదిప్రవర్ధమానమవుతుందన్నారు. కార్యక్రమంలో పలువురు కాట్వా నాయకులు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్రసర్వతోముఖాభివృద్ధి సంకల్పం : తుమ్మల

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** రాష్ట్రసర్వతోముఖాభివృద్ధి సంకల్పంగా, అన్నిప్రాంతాల అభివృద్ధి ఆశయంగా, అన్నివర్గాల సంక్షేమం లక్ష్యంగా, ఇచ్చిన హామీలు అమలు చేయడంలో అంకితబావంతో తమ కూటమి ప్రభుత్వం ఏడాదిపాలన విజయవంతంగా పూర్తిచేసుకున్నామని, ప్రజలకు సుపరిపాలన అందించామని ఆత్మకూరు పట్టణ తెలుగుదేశం అధ్యక్షుడు తుమ్మల చంద్రారెడ్డి పేర్కొన్నారు. సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమాన్ని ఆత్మకూరు



మున్సిపల్ పరిధిలోని అన్నివార్డుల్లో ఆయన టిడిపి నాయకులు, ప్రజాప్రతినిధులతో, అధికారులు, నాయకులు, కార్యకర్తలతో ముమ్మరంగా నిర్వహిస్తున్నారు. గడపగడపకు ఎక్కి ప్రజలకు కూటమిప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమం వివరించే కరపత్రాలను అందజేస్తున్నారు. ఆ వివరాలను కూడా తెలియజేస్తున్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్నికల ప్రచారసమయంలో, నారా లోకేష్ యువగళం పాదయాత్ర సందర్భంగా ఇచ్చిన హామీలు, ఇచ్చిన మ్యానిఫెస్టో ప్రకారం తమ పాలన సాగుతుందన్నారు. పెన్షన్లు గణనీయంగా పెంచి దేశంలో ఏరాష్ట్రంలోలేని విధంగా అందజేస్తున్నామని, మహిళలకు ఉచిత గ్యాస్‌సిలిండర్లను ఇచ్చామని, తల్లికివందనం పేరుతో విద్యార్థుల తల్లులకు నగదు జమచేశామని, ఐదురూపాయలకే పేదలకు కడుపునింపే అన్నాక్యాంటిన్లను పున:ప్రారంబించామని, మెగా డిఎస్‌సి వేశామని, పరిశ్రమలు తీసకురానున్నమని, తద్వారా ఉద్యావకాశాలు కల్పించనున్నామని ఆయన పేర్కొన్నారు. ఈనెలలో రైతులకు అన్నదాతసుఖీభవ పథకంద్వారా నగదు ఇవ్వనున్నామని, వచ్చేనెల15నుండి మహిళలకు ఉచిత బస్‌సౌకర్యం కల్పిస్తున్నామని, అనంతరం ఆడబిడ్డనిధి కార్యక్రమం అమలుచేస్తామని తుమ్మల వివరించారు. యువతకు ఉద్యోగావకాశాల కోసం పరిశ్రమలు తెచ్చామని, ప్రాజెక్టుల నిర్మాణాలు, అమరావతి రాజధాని నిర్మాణం ప్రారంభించామని, రోడ్ల గుంతలు పూడ్పించామని, మత్స్యకార్మికులకు వేటనిషేధభృతి 20వేలరూపాయలకు పెంచామని, అనేకానేక అభివృద్ధి కార్యక్రమాలకు బాటలు వేస్తున్నామని, రాష్ట్ర దేవాదాయశాఖామంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో ఆత్మకూరు నియోజకవర్గంలో కూడా అన్న సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నామని, అభివృద్ధికి కోట్లాదిరూపాయల నిధులు మంజూరయ్యాయని, ఇంకా సాధించనున్నారని చంద్రారెడ్డి వెల్లడించారు. తాము అధికారంలోకి వచ్చిన ఈ ఒక్క ఏడాదిలోనే ఈకార్యక్రమాలు విజయవంతంగా ఇచ్చిన మాటప్రకారం నిర్వహించి ప్రజలకు సుపరిపాలన అందించి తొలిఅడుగు వేశామని, ఈ వివరాలను ప్రజలకు వివరించేలా ప్రభుత్వం సుపరిపాలనలో తొలిఅడగు కార్యక్రమం నిర్ణయించగా ప్రారంభించామన్నారు. ప్రజలు ఈ వివరాలను అన్నింటిని తెలుసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమాల్లో రాష్ట్ర తెలుగుదేశం నాయకురాలు పులిమి శైలజారెడ్డి, జిల్లా తెలుగుయువత నాయకుడు పిడికిటి వెంకటేశ్వర్లు నాయుడు, పట్టణ టిడిపి ప్రధానకార్యదర్శి తోడేటి వెంకటయ్య, మున్సిపల్ కౌన్సిలర్లు సూరా భాస్కరరెడ్డి, మొలబంటి రాజశేఖర్, దగ్గుమాటి శివకోటా రెడ్డి, పొడమేకల పెంచలయ్యయాదవ్, కొప్పోలు రమాదేవి, షేక్ గౌస్‌బాషా, మాదాల శ్రీనివాసులునాయుడు, టిడిపి నాయకులు గొట్టిగుండాల బుజ్జిరెడ్డి, నలిశెట్టి శ్రీనయ్య, దాసరి మధుసూధనరావు, దాసరి బాలకృష్ణ, కాపా వెంకటసుబ్బయ్య, నాయకులు, కార్యకర్తలు పాల్గొంటున్నారు.

# రైతులకు యూరియా కొరత

- ప్రభుత్వం అరాకొరా సరఫరా
- వెంటనే సమృద్ధిగా అందించాలి
- రైతుసంఘ నాయకుడు లక్కు



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు ప్రాంత రైతులకు యూరియా కొరత తీవ్రంగా ఉందని, ప్రభుత్వం సక్రమంగా అవసరం మేరకు సరఫరా చేయడం లేదని ఆంధ్రప్రదేశ్ రైతుసంఘ మండల ప్రధానకార్యదర్శి లక్కు కృష్ణప్రసాద్ పేర్కొన్నారు. ఆయన శుక్రవారం ఆత్మకూరులోని సిండికేట్ రైతు సేవా సహకార సంఘ కార్యాలయాన్ని పరిశీలించి అక్కడ రైతులతో, సొసైటి సిబ్బందితో మాట్లాడారు. ఈసందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ.. యూరియా కొరత వలన వరిసాగు చేసిన రైతులు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారన్నారు. ఆత్మకూరు నియోజకవర్గ పరిధిలోని వివిద మండలాలకు చెందిన 32గ్రామాల రైతులకు వివిద రకాల సేవలందించేలా ఈ సొసైటి ఏర్పాటు చేశారన్నారు. ఈసంఘం 3వేలమంది రైతుల సభ్యత్వంతో ఉందన్నారు. కోట్లాదిరూపాయల లావాదేవీలు జరిగే ఈసొసైటికి ఎన్నికలు కూడా జరుగుతాయని, పాలకవర్గాలు ఏర్పడతాయన్నారు. ఈ సంఘం ద్వారా రైతులకు రుణాలు, రసాయనికఎరువులు, పురుగుమందులు, విత్తనాలు సరఫరాచేయాల్సి ఉంటుందన్నారు. ఇంతటి విస్తృస్థాయి సేవలందించాల్సిన ఈసొసైటికి జూన్‌నెలనుండి ఇప్పటివరకు కేవలం 300 మెట్రిక్ టన్నుల యూరియా మాత్రమే సరఫరా జరిగిందన్నారు. ఆత్మకూరు, అనంతసాగరం, మర్రిపాడు, ఏఎస్‌పేట, సంగం మండలాల్లోని 32గ్రామాల రైతులు సభ్యులుగా ఉన్నారని, వారంతా పైరు సాగుచేస్తే ఇక్కడే ఎరువులు పొందాల్సి ఉందన్నారు. అసలే రైతులు పండించిన పంటకు తగిన గిట్టుబాటుధర లేక, ప్రభుత్వం సక్రమంగా కొనుగోలు చేయక ఇబ్బందిపడ్డారని, పొలాలను బీళ్ళుగా ఉంచలేక అని వార్యమై వరిపంట సాగుచేసుకొని యూరియా కోసం సొసైటివద్ద పడిగాపులుంటున్నారని ఆయన పేర్కొన్నారు. ఎకరాలకు నాలుగు బస్తాల యూరియా వేసుకునేలా రైతులు అలవాటు చేసుకోగా అధికారులు మాత్రం ఎకరాలకు రెండు బస్తాలిస్తామంటున్నారని రైతులు చెబుతున్నారన్నారు. రైతులకు అవసరమైనంతవరకు యూరియా ఇవ్వలేక అశాస్త్రీయమైన విధానాన్ని అవలంబించడం సరికాదని ప్రసాద్ అభిప్రాయపడ్డారు. రైతులకు అండగా సచివాలయాల పరిధిలో రైతుసేవాకేంద్రాలను ఏర్పాటుచేసినా అక్కడ ఎలాంటి సేవలు లభించకుండా దిష్టిబొమ్మల్లా ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. రైతులు దాదాపు 30కిలోమాటర్లనుండి కూడా తమ పనులు ఆపుకొని సొసైటివద్దకు యూరియాకోసం వస్తున్నారని, ఐదెకరాలు, పదెకరాలు సాగుచేసుకున్న రైతులకు కూడా మూడు బస్తాలిస్తామంటున్నారని, ఆ తక్కువ యూరియా కోసం తిరుమలలో స్వామి వర్శానానికి నిలబడినరీతిలో క్యూలో పడిగాపులుంటున్నారని ఆయన పేర్కొన్నారు. నెల్లూరు జిల్లా వ్యాప్తంగా దాదాపు 8లక్షల ఎకరాల వరిసాగు చేసుకోవాల్సి ఉందని, ఈ ఎడగారు సమయంలో 3లక్షలా50వేల ఎకరాలకు మాత్రమే నీరందించేలా ఐఏబి సమావేశంలో మంత్రులు, ఎమ్మెల్యేలు ప్రకటించారన్నారు. ఆమేరకైనా ఎరువులు, పురుగుమందులను సరఫరా చేయడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వ్యవసాయాధికారులు మాత్రం ఎలాంటి బాధ్యత తీసుకొనకుండా జిల్లా అధికారులపైనెట్టడం అలవాటుగా మారిందన్నారు. మంత్రి, జిల్లా అధికారులు జోక్యం చేసుకొని వ్యవసాయమే జీవనాధారంగా జీవిస్తున్న రైతులకు అండగా నిలవాలని, అవసరం మేరకు సమృద్ధిగా ఎరువులు, పురుగుమందులు సరఫరా చేయాలని లక్కు ప్రసాద్ కోరారు.

# విద్యుత్ భవన్‌లో స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమం



- ప్రతి మూడవ శనివారం స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర
- స్వచ్ఛాంధ్ర స్వచ్ఛదివస్ నోడల్ ఆఫీసర్ కె.శ్రీనివాసరావు

**నెల్లూరు/వేదాయపాళెం, మేజర్‌న్యూస్ :** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆకాంక్ష, ఆదేశాల మేరకు రెండవ శనివారం సెలవుదినమైనప్పటికీ స్థానిక దర్గామిట్ట ప్రాంతంలో ఉన్న విద్యుత్భవన్ ఆవరణంలో అధికారులు. సిబ్బంది స్వచ్ఛంద సమన్వయ భాగస్వామ్యంతో స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమాన్ని చేపట్టారు. అందులో భాగంగా విద్యుత్ భవన్ సర్కిల్ కార్యాలయ ప్రాంగణంలో శ్రమదానం ద్వారా పిచ్చిమొక్కలు, చెత్త, చెదారాల తోపాటు వ్యర్థాలను తొలగించి పరిసరాలను శుభ్రం చేశారు. ఈసందర్భంగా స్వచ్ఛాంధ్ర- స్వచ్ఛదివస్ కార్యక్రమ నోడల్ ఆఫీసర్ కె.శ్రీనివాసరావు మాట్లాడుతూ.. ఉమ్మడి జిల్లాల్లోని అన్ని విద్యుత్ కార్యాలయాల్లో పనిచేసే వివిధ స్థాయిల ఉద్యోగులంతా స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమంలో పాలుపంచుకోవడం శుభపరిణామమన్నారు. స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా నెల్లూరు టౌన్, నెల్లూరు రూరల్, కావలి, కోవూరు, ఆత్మకూరు డివిజన్ల పరిధిలో ఉన్న అన్ని విద్యుత్ కార్యాలయాల్లో నిరుపయోగంగా ఉన్న ఎలక్ట్రానిక్ వస్తువులను సేకరించడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆకాంక్షలో భాగమైన స్వచ్ఛాంధ్ర- స్వర్ణాంధ్ర కార్యక్రమాన్ని ప్రతి మూడవ శనివారం క్రమం తప్పకుండా నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో సూర్యఘర్ నోడల్ ఆఫీసర్ శేషాద్రి బాలచంద్ర. సీనియర్ అకౌంట్స్ ఆఫీసర్ మురళి, ట్రాన్స్ఫార్మర్ సబ్డివిజన్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు షేక్ అల్తాఫ్, సిబ్బంది తోపాటు ఉమ్మడి నెల్లూరు జిల్లాలోని అన్ని డివిజన్లు, సబ్డివిజన్లు, సబ్స్టేషన్ల ఎగ్జిక్యూటివ్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, అసిస్టెంట్ ఇంజనీరు గణాంక విభాగం అధికారులు, సిబ్బంది. మహిళా ఉద్యోగులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# యూరియా కోసం రైతులు ఆందోళన చెందవద్దు : ఏఓ ఎన్.శ్రీహరి



**బుచ్చిరెడ్డిపాలెం, మేజర్‌న్యూస్ :** బుచ్చిరెడ్డిపాలెం మండలంలో ఖరీఫ్ సీజన్ గాను 3250 హెక్టార్లలో వరి పంటను సాగు చేస్తున్నారని బుచ్చిరెడ్డిపాలెం మండల వ్యవసాయ అధికారి ఎన్.శ్రీహరి తెలియజేశారు. సంబంధించిన పూర్తివివరాలను ఆయన తెలియజేశారు. ఆయన మాట్లాడుతూ.. ఇతర పంటలు మరో 46 హెక్టార్లలోసాగు చేస్తున్నారని, మొత్తం 3296 హెక్టార్ల విస్తీర్ణంలో పంటలను సాగు చేస్తున్నారన్నారు. ఇందుకుగాను 1834 మెట్రిక్ టన్నుల యూరియా అవసరత ఉందని, ఇప్పటివరకు ప్రభుత్వం బుచ్చి మండలానికి 3068.92 మెట్రిక్ టన్నుల యూరియాను సరఫరా చేయడం జరిగింది అని స్పష్టం చేశారు. ఇందులో సొసైటీలకు 2216.545,రైతు సేవ కేంద్రాలకు 67.5, ప్రైవేట్ డీలర్లకు 784.87 మెట్రిక్ టన్నులు ఇప్పటివరకు పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఇంకా రైతులకు అవసరమైన యూరియాను త్వరితగతిన సరఫరా చేయనున్నట్లు జిల్లా వ్యవసాయ అధికారి తెలియజేశారన్నారు. సోమవారం మండలానికి ఆర్సిఎఫ్ యూరియా రానుందని పేర్కొన్నారు. ఈ యూరియాను బుచ్చి మండలంలోని సొసైటీలకు పంపిణీ చేయనున్నామని తెలిపారు. సోమవారం నుండి రైతులకు సరిపడా యూరియా అందుబాటులో ఉండనుందని, కాబట్టి యూరియా కొరకు రైతులు ఆందోళన చెందవలసిన అవసరం లేదని వ్యవసాయశాఖ ద్వారా తెలియజేస్తున్నామన్నారు.

సూర్య
విలేకర్లు కావలెను
తెలుగు పత్రిక రంగంలో అందరి మన్ననలు పొంది పాఠకుల హృదయాలను దోచుకున్న నేటి దినపత్రిక సూర్య నందు విలేకర్లుగా పనిచేయుటకు ఉత్సాహవంతులైన యువతీ యువకులు కావలెను.
కావలసిన సెంటర్లు
నెల్లూరు జిల్లాలోని సంగం, కొడవలూరు, మనుబోలు, అల్లూరు, దగదర్తి, కొండాపురం, కలిగిరి, కలవాయి, విడవలూరు, ఇందుకూరుపేట, కోవూరు, నెల్లూరు పట్టణంలోని దర్గామిట్ట, స్టోన్ హౌస్‌పేట, బాలాజీ నగర్‌లలో విలేకర్లు కావలెను
మీ పూర్తి బయోడేటాతో వారంలోపు క్రింది చిరునామాలో సంప్రదించగలరు.
నేటి దినపత్రిక సూర్య కార్యాలయం
మిలటరీ కాలనీ, రోడ్ నెం.1,ఎల్ఐసి & సిఐడి ఆఫీసు ఎదురుగా, కొండాయపాలెం గేట్ సెంటర్, నెల్లూరు
9000118811, 9000483583

# పల్లెల్లో జోరుగా బెల్టు షాపులు

**అనంతసాగరం, మేజర్‌న్యూస్ :** మండలంలోని పల్లెల్లో బెల్ట్ షాపులు 100 జోరుగా సాగుతున్నది. పల్లెలు మారుమూల గ్రామాలు మత్తులో జోగుతున్నాయి. గ్రామాలలో పుట్టగొడుగుల బెల్ట్ దుకాణాలు వెలిసి ఉన్నాయి. నిబంధనలో విరుద్ధంగా బెల్ట్ షాపులు ఏర్పాటు చేసి అధిక ధరలకు విక్రయిస్తున్నారు. ఇటీవల మద్యం వ్యాపారస్తులు సిండికేట్ కావడంతో బెల్ట్ షాపులు జోరుగా సాగుతున్నది. అనుమతులు పొందిన మద్యం షాపుల నుంచే కార్య నిర్వాహకులు బెల్ట్ షాపులకు తరలిస్తున్నారు. ఇదంతా జరుగుతున్న ఎక్సైజ్ అధికారులు మౌనంగా ఉండటంపై బాహాటంగానే విమర్శలు వినిపిస్తున్నాయి. బెల్టు దుకాణాలలో మద్యం బాటిళ్లు ఎంఆర్పీ రేటు కంటే పది నుంచి 50రూపాయలు విక్రయిస్తున్నారు. మండలంలో నాలుగు మద్యం దుకాణాలు ఉన్నాయి. ఒక్కొక్క షాపుకి 50 పైగా బెల్ట్ షాపులు ఏర్పాటు చేసుకున్నారు. బెల్ట్ షాపులు తొలగించడంలో ఎక్సేంజ్ యంత్రాంగం చర్యలు ఎందుకు తీసుకోవడం లేదు తెలియాల్సి ఉంది.

# వెల్లంటి గ్రామంలో క్రికెట్ పోటీలు ప్రారంభం



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ మండలంలోని వెల్లంటి గ్రామం లోని జిల్లా పరిషత్ హై స్కూల్‌లో నెల్లూరు, తిరుపతి సంయుక్త జిల్లాల పండరి భజన గురువులు, డోలుమాస్టర్లు, హార్మోనియస్టులు బృందం ఆధ్వర్యంలో శనివారం క్రికెట్ పోటీలు ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమంలో ఎర్రయపల్లి పెంచలదాస్, డోలు మాస్టర్ యానదయ్య, ఆదురుపల్లి శీనయ్య ఆధ్వర్యంలో ముఖ్య అతిథులుగా పాత వెల్లంటి గ్రామ సర్పంచ్ పాదర్తి రాధా, కొత్త వెల్లంటి సర్పంచ్ తురిమెర్ల లక్ష్మమ్మ, మాజీ ఎంపీటీసీ పూడిపర్తి జనార్ధన్ విచ్చేసి పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా పెంచలదాస్ మాట్లాడుతూ.. గత మూడు ఏళ్లుగా ఈ క్రికెట్ పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. కళాకారులు కళలకే పరిమితం కాకుండా వారి మానసిక ఉల్లాసానికి దోహదపడేందుకు ఈ పోటీలు చేపడుతున్నామన్నారు. కళాకారులకు ఈ పోటీలు మానసికం గాను శారీరకం గాను ఉపయోగపడతాయన్నారు. కావున కళాకారులందరూ ఈ పోటీలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్యకర్తలు ఏం.నర్సారెడ్డి, టీ.సీతారామయ్య, కెప్టెన్‌లు హరిబాబు, నాయబ్, పరమేశ్, తదితర కళాకారులు పాల్గొన్నారు.